నైపుణ్యాభివృద్ధి పోటీల్లో జగదీష్ కు బంగారు పథకం

అభినందించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-కొత్తవలస: కొత్తవలస మండలం చిన్నిపాలెం గ్రామానికి చెందిన వనుము జగదీష్ విశాఖపట్నం లో గల గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ లో బి.టెక్ ఫైనల్ ఇయర్ మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్నాడు.... ఈ నెల 19,20 తేదీలలో గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నైపుణ్యం పోటీలకు హాజరై సత్తాను చాటాడు. రోబోట్ సిస్టమ్ ఇంటిగ్రేషన్ లో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకంతో పాటు మెరిట్ సర్టిఫికేట్ ను %ూూరాూణజ జజుూ +%.గణేష్ కుమార్ చేతులు మీదుగా శనివారం నాడు తాడేపల్లిలో జరిగిన స్కిల్ ఇండియా పోటీ ముగింపు వేడుకలో అందచేసారు. ఆదివారం నాడు శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఎమ్మెల్యే ఆఫీస్ లో జగదీష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. యువత నైపుణ్యంపై అభివృద్ధి చెంది తల్లిదండ్రులు గర్వపడేలా వుండాలని అకాంక్షించారు. జగదీష్ ప్రధమ బహుమతి సాధించడంపై తల్లిదండ్రులు వనుము సన్యాసినాయుడు, రమణమ్మ, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం : ఐదేళ్ల ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. స్థానిక కంటోన్మెంటు మున్సిపల్ పార్కులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం ఆయన లాంఛనంగా ప్రారంభించి, పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు సుమారు 2 లక్షల మంది పిల్లలకోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా 1172 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు పోలింగ్ కేంద్రాల్లో చుక్కలను వేయడంతోపాటు, 22 నుంచి 23 వరకు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని చెప్పారు. దీనికోసం 5000 మంది ఆరోగ్య కార్యకర్తలను గుర్తించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 24వ తేదీన కూడా పట్టణ ప్రాంతాల్లో పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, మురికివాడలు, హైరిస్క్ ప్రాంతాలు, సంచార జాతుల పిల్లలకు పోలియో చుక్కలు వేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. అందువల్ల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని కోరారు. దేశంలో ఇప్పటికే పోలియోను దాదాపు నిర్మూలించడం జరిగిందని, అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా పోలియో చుక్కలను వేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.రాణి, డిఐఓ డాక్టర్ అచ్యుతకుమారి, డిఎస్ఎంఓ డాక్టర్ అర్చనాదేవి, ఏరియా డాక్టర్ అశోక్‌కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : బొత్స

గరివిడిలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత సత్యనారాయణ, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్, పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యనారాయణ కలిసి కేక్ కట్ చేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా, యువత, కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, దీనికి ప్రజలు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరింతకాలం ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని, పేదల సంక్షేమం కోసం

ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించేందుకు దేవుడు ఆయన్ను ఆశీర్వదించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించిన బొత్స, దీనివల్ల పేదలు, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పారు. ఈ కుట్రలో చంద్రబాబు నాయుడు కూడా భాగస్వామి అని ఆరోపించారు. పేద ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యగా మారిందని వ్యాఖ్యానిస్తూ, ఉపాధి హామీ పథకంపై కుట్రలు జరుగుతున్నప్పుడు చంద్రబాబు ఎందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలేదని నిలదీశారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని, రెండు మూడు చానళ్ల హడావిడే తప్ప ప్రజల సమస్యలపై దృష్టి పెట్టే పాలన లేదని బొత్స సత్యనారాయణ విమర్శించారు. ఈ కార్యక్రమంలో బొత్స అనూష, బొత్స సందీప్‌తో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, నాలుగు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారు 5000 మందికి పైగా ప్రజలు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-భోగాపురం: కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ కస్తూరిబా ఉపాధ్యాయ సంఘ నాయకులు శాసనసభ్యురాలు లోకం మాధవికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. కనీస వేతనాలు అమలు , శిశు సంరక్షణ సెలవులు సదుపాయం కల్పించడం వంటి ప్రధాన సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే లోకం మాధవి స్పందిస్తూ, కస్తూరిబా ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు శాసన సభా సమావేశాల్లో చర్చించి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆడపిల్లలకు భరోసా ఇచ్చి విద్యాబుద్ధులు నేర్పుతున్న కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

రామేశ్వరం లో మృతి చెందిన కుటుంబాలు కు ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దత్తిరాజేరు: కొద్ది రోజుల క్రితం రామేశ్వరం సమీపంలో కోరవు కొత్తవలస గ్రామానికి చెందిన ముగ్గురు అయ్యప్ప స్వామి భక్తుల మృతి చెందన విషయం తెలిసిందే వారికి గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆదివారం మృతుల కుటుం బాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి వైయస్సార్ పార్టీ తరఫున రూ..50 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి,రైతు విభాగం అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు,ఫణీంద్ర, దత్తి చిరంజీవి,రంభ చంద్రశేఖర్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- మండలాల్లోనూ పిజిఆర్ఎస్

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

- కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు.

జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు. మండలాలు, మున్సిపాలిటీల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

జాతీయ స్థాయి పోటీలకు శ్రీ లక్ష్మి గణపతి స్కూల్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కెవిఎల్ పురం లో ఉన్న శ్రీలక్ష్మి గణపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చదువుతున్న దంతులూరి అలేఖ్య రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్.ఎం జి. పద్మజ శనివారం స్థానిక విలేకరులకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల నెల్లూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీల్లో విద్యార్థిని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థినిని ప్రిన్సిపాల్, పి.ఈటి, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు అభినందించారు.

సహకార సంఘ ఉద్యోగులు మహా ధర్నా

విశాలాంధ్ర-గజపతినగరం: సహకార సంఘ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం నేడు ఆంధ్రప్రదేశ్ పిఎసిఎస్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల జిల్లా సహకార బ్యాంకుల ముందు మహా ధర్నా చేపడుతున్నట్లు యూనియన్ నేత డి. నారాయణరావు తెలిపారు. జీవో 36 అమలు, వేతన సవరణలు, ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గాడ్ డ్యూటీ చట్టం అమలు, 62 ఏళ్ల రిటైర్మెంట్ వయసు వంటి డిమాండ్స్ తో ఈ ఆందోళనలో జరుగుతూ ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సహకార సంఘాలను మూసివేసి ఉద్యోగులు ఈ ధర్నాలో పాల్గొంటారు అని అన్నారు.

పల్స్ పోలియో తీరును పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-కొత్తవలస: కొత్తవలస మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్టేట్ అబ్జర్వేర్ డా కే.రమేష్, ఆర్. బి.ఎస్.కె జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వి.వి.బి.సుబ్రమణ్యం ఆకస్మికంగా పరిశీలించారు. వియ్యంపేట పి.హెచ్.సి పరిధిలో పల్స్ పోలియో యాక్షన్ ప్లాన్, ఎన్ని బూత్స్ పనిచేస్తున్నాయి, 0టూ5 ఇయర్స్ పిల్లలు ఎంత మంది ఉన్నారో, ఎన్ని టీమ్స్ పనిచేస్తున్నాయనే వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వియ్యంపేట పీహెచ్సీ పరిధిలోని పలు గ్రామాల్లో వైద్యాధికారులు వైద్యాధికారి డాక్టర్ గోపాలక ృష?, డాక్టర్ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎంపీపీ గోపమ్మ, సర్పంచ్ పులిబంటి రాము, రామలింగాపురంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, వీరభద్రపురంలో దాసరి కార్పోరేషన్ చైర్మన్ పి.వి.రత్నాజీ, చీడివలసలో ఎం.పి.టి.సి లెంక వరహాలు, సర్పంచ్ చలుమూరి అప్పలనాయుడు, తుమ్మికాపల్లిలో విరోతి కొండలరావు, తుమ్మికాపల్లి గేట్ దగ్గర పిల్లా అప్పలరాజు, నిమ్మలపాలెంలో కొట్యాడ శ్రీనివాసరావు, అప్పన్నపాలెంలో సర్పంచ్ కోన దేముడు తదితరులు చిన్నారులకి పోలియో చుక్కలు వేశారు. 8సచివాలయాల పరిధిలో 1553మందికి గానూ 1506మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ గోపలక ృష? తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ..

మాజీ ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 53 వ జన్మదిన సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా కన్వీనర్ శంబంగి వేణు గోపాల నాయుడు లు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు మాట్లాడుతూ సేవా భావంతో ముందుకు వచ్చిన పలువురు రక్తదాతలు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని అభినందించారు.ఈ రక్తదాన శిబిరంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దల సత్యనారాయణ స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, చప్ప చంద్రశేఖర్, చోడి గంజి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పునరుద్ఘాటించారు. ఆదివారం నగరంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పిల్లలకు చుక్కల మందులను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు చుక్కల మందులను వేయవచ్చని చెప్పారు. ఈ విషయంలో ఏ ఒక్కరికి అపోహలు ఉండరాదని చెప్పారు. ఈనెల 24వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం జరగనున్నదని చెప్పారు. మిగిలిపోయిన పిల్లలకి కూడా ఈ రెండు రోజుల్లోగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు: మిత్తి రెడ్డి

విశాలాంధ్ర-రాజాం : నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో వాక్సినేషన్ కార్యక్రమం రాజాం పురపాలక సంఘ పరిధిలోని 6వ వార్డ్ సారధి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో విజయవంతంగా కొనసాగింది. ఈ సందరరేగా అక్కడ ఏర్పాటు చేసిన పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు పరిశీలించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న విధానాన్ని, సిబ్బంది పనితీరును పరిశీలించిన నాయకులు, కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి కుటుంబం పాటించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వఛ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికై పోలియో చుక్కలు వేయించండి

మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు

విశాలాంధ్ర - బొబ్బిలి : సమాజంలో ప్రతి ఒక్కరు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణం 8వ వార్డు జయప్రకాష్ స్కూల్లో సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. అనంతరం సిబ్బందిని ఇంతవరకు పోలియో చుక్కలు ఎంతమంది పిల్లలకు వేశారని ఇంకా ఎంతమంది పోలియో చుక్కలు వేసుకోవాలని ఆరా తీశారు. అవసరమైతే పల్స్ పోలియో వేసుకునే అర్హులైన పిల్లల డేటా ప్రకారం ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు.

పోలియో భూతాన్ని అంతమొందించాలి : రైతు

విశాలాంధ్ర-చీపురుపల్లి: పోలియో భూతాన్ని అందరం కలిసి ఐక్యంగా అంతముందించి భావితరాలని రక్షించుకోవాలని చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు అన్నారు. ఆదివారం నాడు పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కాలనీలోని పల్స్ పోలియో కేంద్రం వద్ద పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో కారణంగా అంగవైకల్యం ఏర్పడితే పిల్లల జీవితాలు నాశనం అవుతాయని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలకు అవసరమైన పోలియో చుక్కలను వేయించాలని కోరారు. అదేవిధంగా పట్టణంలోని బెల్లాన వీధిలో శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. కర్లాం పిహెచ్సి పరిధిలో డాక్టర్లు వైద్య సిబ్బంది పోలియో కేంద్రాలకు చేరుకొని పిల్లలకు అవసరమైన పోలియో చుక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి రాము, వై , ఆశా వర్కర్ ఎం విజయ, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు నారాయణరావు, వెంపటాపు లక్ష్మణ్ నాయుడు, శంకర్రావు పిన్నిటి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

పల్స్‌పోలియో కార్యక్రమంలో ఎంపీడీవో.

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండలం లోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి ఆర్వి రమణమూర్తి మరియు గంట్యాడ మెడికల్ ఆఫీసర్ డా. వందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి తల్లి-తండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజం నిర్మాణానికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సింగరాయిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సింగరాయి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నిరిజోగి వెంకట రావు ప్రారంభించి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పోలియోను అరికట్టి పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరాయి హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.పార్థ సారధి, అంగన్వాడీ సిబ్బంది రామలక్ష్మి, రాధ, ఆశా వర్కర్ ఎర్నమ్మ, వార్డు మెంబర్ నిరిజోగి పెంటీ నాయుడు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో ప్రతి పిల్లవాడకి పోలియో చుక్కలు తప్పకుండా పొందేలా అవగాహన కల్పించాలని నిర్వాహకులు తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది.

పోలియో రహిత సమాజం కోసం పోలియో చుక్కలు వేయించండి : తహశీల్దార్ ఎం శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి: చిన్నారులకు తల్లిదండ్రులు బాధ్యతతో నిర్ణీత సమయంలో నిర్ణీత సమయంలో పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజం కోసం సహకరిం చాలని తహశీల్దార్ ఎం శ్రీను కోరారు. ఆదివారం తహశీల్దార్ ఎం శ్రీను మండలం జగన్నాథపురం, కింతలవానిపేట, పట్టణంలో గొల్లపల్లి లో పల్స్ పోలియో కేంద్రాలను పరిశీలన చేశారు.

పోలియో చుక్కల కార్యక్రమంలో బాలి

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో బుధ రాయివలస గ్రామంలో సమాజ ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో చిన్నారులకు సేవలం దిస్తున్న బాలి ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సేవలందిస్తూ పోలియో రహిత సమాజం కోసం - నిండు జీవితానికి రెండు చుక్కలు అని పాల్గొన్న నాయకులు బాలి బంగారు నాయుడు, మహేష్, పల్లి అచ్చింనాయుడు (ఏసు), గ్రామస్తులు, మెడికల్ సిబ్బంది తెలిపారు. ఈ సందంర్భంగా ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

23న అనాథ బాలికలకు సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-రామభద్రపురం : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈనెల 23న అనాథ బాలికలకు సైకిల్ పంపిణీ చేస్తున్నామని వీకే ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వర రావు తెలిపారు. ఇంతవరకు 850 మంది బాలికలకు సైకిల్ పంపిణీ చేశామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులకు ఈ సైకిల్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

98 శాతం పల్స్‌పోలియో విజయవంతం

పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వేణు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వేపాడ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో 98శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.వేణు అన్నారు. వేపాడ పీహెచ్సీ పరిధిలో 0.5 వయస్సు గల చిన్నారులు 3635 మంది చిన్నారులకు గాను 3562 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల వేసి 98 శాతం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే పోలియో చుక్కలు వేయకుండా మిగిలిన పిల్లలకు సోమవారం నుండి మంగళవారం వరకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో పిహెచ్సీ వైద్య సిబ్బందితోపాటు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, అంగనవాడి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేశారన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరలకు నాణ్యమైన వస్త్రాలు

- ఎస్సార్ షాపింగ్ మాల్ వ్యాపార అభివృద్ధికి సహకరించండి

- ఎస్సార్ షాపింగ్ మాల్ ఎం.డిఎస్ఎల్ఎన్ ప్రతాపరెడ్డి

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక పట్టణంలోని బలిజిపేట రోడ్డు సాయి గణపతి థియేటర్ దరి నేడు సోమవారం ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభించనున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రతాప్ రెడ్డి చెప్పారు. పట్టణంలో శనివారం సూర్య రెసిడెన్షియల్ లో విలేకరులతో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ఆర్ షాపింగ్ మాల్ మొదటి బ్రాంచ్ గాజువాకలో ప్రారంభించామని, బొబ్బిలిలో 14వ బ్రాంచ్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పేద మధ్యతరగతి ప్రజలకు కుటుంబం సమేతంగా అందరికీ అవసరమైన నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకు ప్రారంభం ఆఫర్లో 49 రూపాయలకే చీర, స్పెషల్ ఆఫర్ 99 రూపాయలకే బెంగాలీ కాటన్ చీర, కలంకారి ప్రింట్ శారీ, శారీ పెట్టికోట్ ఫ్యాన్సీ టవల్, చెక్స్ లుంగీ, రెడీమేడ్ బ్లౌజ్, 49 రూపాయలకి బాయ్స్ టీ షర్ట్, జెంట్స్ టీషర్ట్, గర్ల్స్ టీ షర్ట్, స్కార్ఫ్, కుర్తి ,లెగ్గింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలు ఇవ్వాలని లక్ష్యంతో ఎస్ఆర్ షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. డైరెక్టర్ కేశవరావు మాట్లాడుతూ 14బ్రాంచులలో 10బ్రాంచులు ఉత్తరాంధ్రలో ఉన్నాయన్నారు. వస్త్రాలు తయారీదారులు నుంచి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఆఫర్లు పెట్టినట్లు చెప్పారు. షాపింగ్ మాల్ ప్రారంబానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే బేబినాయన, మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు, మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు , మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, లోకబంధు విద్యా సంస్థల అధినేత తూముల భాస్కరరావు, వైసీపీ నాయకులు శంబంగి వేణుగోపాల్, సినీ యాక్టర్ అనసూయ భరద్వాజ్ హాజరవుతారని చెప్పారు.

మంత్రి చే సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి, కుమరాం, శాసనాపల్లి, అన్నంరాజుపేట గ్రామాలకు చెందిన పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరయింది. ఈమేరకు ఆదివారం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చే విజయనగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బాధితులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఈసందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామి నాయుడు మాట్లాడుతూ భీమసింగి గ్రామానికి చెందిన వ్యక్తికి రూ.45వేలు, కుమరాం వ్యక్తికి రూ.64,995, అన్నంరాజుపేట గ్రామానికి చెందిన వ్యక్తికి రూ.1,12,358, శాసనాపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి రూ.2లక్షలను సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శి దనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి కొత్తలి సూర్యారావు, ఎఆర్‌పేట పిఎసిఎస్ అధ్యక్షుడు ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను, సీనియర్ నేతలు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి మండలం చిన్న శిర్లాం సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్, బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న భాను ప్రకాశ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు రేగిడి ఎస్ఐ బాలక ృష? తెలిపారు. మృతుడు పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం బెజ్జి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజాం ఏరియా ఆసుపత్రికు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

పరిమళించిన మానవత్వం

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్:తెలుగుదేశం పార్టీ నాయకులు మానవత్వాన్ని చాటుకున్నారు. 12వ వార్డుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఇప్పిలి రామారావు, వార్డు అధ్యక్షుడు అదపాక సూరిబాబు కలిసి అనారోగ్యానికి లోనైన సత్యవారపు రాము ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా రాముకు మూడు చక్రాల కుర్చీ అందజేస్తామని హామీ ఇచ్చిన నాయకులు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పిలి వెంకట రామారావు ద్వారా మూడు చక్రాల కుర్చీని సమకూర్చి బాధితుడికి అందజేశారు. ఈ సహాయం వల్ల రాము కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తన కష్ట సమయంలో ఆదుకున్నందుకు ఇప్పిలి రామారావు, అదపాక సూరిబాబు లకు బాధితుడు సత్యవారపు రాము కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాలి పైడిరాజు యాదవ్, కుప్పిలి పైడిరాజు, కుటుంబ సభ్యులు ఇప్పిలి ఆదినారాయణ, కొయ్యన సురేష్ యాదవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర -రాజాం:జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నేడు రాజాం అర్బన్ పరిధిలోని ఆదర్శ్ నగర్, బుచ్చెంపేట యుపిహెచ్సీ పరిధిలో 99.01 శాతం లక్ష్య సాధనతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని డిప్యూటీ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రాజాం పట్టణంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. గాయిత్రి కాలనీ, ఆదర్శ్ నగర్ యూపీహెచ్సీ లలో ఏర్పాటుచేసిన పోలియో కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇంకా మిగిలిన ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రేపు, ఎల్లుండూ ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించి నూటికి నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పల్స్ పోలియో సీనియర్ మెడికల్ ఆఫీసర్ జె. కృష్ణమోహన్, యూపిహెచ్సి వైద్యాధికారి డా. ఉంగ. కిరణ్ కుమార్, సూపర్వైజర్ జె. కలావతి, ల్యాబ్ టెక్నీషియన్ జె. సింహాచలం, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాంబాబు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రామభద్రపురం:మండలంలో22 గ్రామపంచాయతీల లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. 5 సంవత్సరాలలోపు పిల్లలకు వైద్య సిబ్బంది చుక్కలు వేశారు. ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద ప్రయాణించే పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దిలీప్ కుమార్, లక్ష్మి పర్యవేక్షించారు. ఇంకా చుక్కలు వేయించుకొని పిల్లలకు సోమవారం కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వేస్తారని డాక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.

బొండపల్లి:పోలియోరహితసమాజాన్ని నిర్మించేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన మరియు ఎన్నారై సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఆయన స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కల వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అన్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింపబడినప్పటికీ, ముందు జాగ్రత్తగాపల్స్పోలియోకార్యక్రమాన్నినిర్వహించడంజరుగుతోందని చెప్పారు. జిల్లాలో సుమారు 2 లక్షల మందికి పోలియో చుక్కలను వేసేందుకు 1172 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్రస్థాయిలో అధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి శతశాతం లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రేపటినుంచి ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసి ఛైర్మన్ పివివి గోపాలరాజు,డిఎంఅండ్హెచ్ఓడాక్టర్ఎస్.జీవనరాణి, అదనపు డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ కె.రాణి, ఐసిడిఎస్ సిడిపిఓ ఉమాభారతి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ సత్యనారాయణ, స్థానిక నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో తల్లులు తమ చిన్నారులతో పాల్గొన్నారు.

గజపతినగరం:మండలంలోని కాలం రాజుపేట గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ 0.5 వయసు ఉన్న ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై చర్చ -సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్:విజయనగరం శాసనసభ్యురాలు గౌరవనీయులైన పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు గంటా పోలినాయుడు ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామం వడాలపేటలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈసమావేశంలో మండల కమిటీ సభ్యులు, యూనిట్ ఇన్చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి పాసి అప్పలనాయుడు , ఎంపీటీసీ వేచలాపు శ్రీనివాసరావు , మజ్జి పైడి రాజు , సువాడ శ్రీను నారాయణరావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుపై ఇలాంటి కార్యక్రమాలునిరంతరం కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు.

పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసీల్దార్ అరుణ

విశాలాంధ్ర- మెంటాడ:మెంటాడ మండలం మెంటాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తహసీల్దార్ అరుణ కుమారి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడి, పోలియో చుక్కల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో పప్పు సుదర్శన్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్న దేశమే నిజమైన సంపన్న దేశమని పేర్కొన్నారు. భారతదేశంలో పోలియోను దాదాపు పూర్తిగా నిర్మూలించామని, మిగిలిన అవశేషాలను కూడా తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. "రెండు చుక్కలు చాలు" అనే నినాదంతో దేశవ్యాప్తంగా పోలియోను తరిమికొట్టిన ఘనత భారత్దని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం కేవలం ఆరోగ్య పరిరక్షణకే కాకుండా దేశ నిర్మాణానికి పునాది అని ఆయన స్పష్టం చేశారు. చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉంటే దేశ జీడీపీ గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగిడి రాంబాబు, ముగడ లింగేశ్వరరావు డాక్టర్ జి. కల్పన, పీఏసీఎస్ సీఈఓ ప్రసాద్, ఏఎన్ఎం సంతోషి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో తెలుగు ఉపాధ్యాయుల వినూత్న శాస్త్ర ప్రయోగం

ప్రొఫెసర్ పవిత్ర ప్రకాష్ (చీఫ్ ఆర్గనైజర్- ఐసిపిఈ)

విశాలాంధ్ర -రాజాం: కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో, ఐఐటి రోపర్,ఐఐఎస్ఇఆర్ మొహాలీ సంయుక్తంగా డిసెంబర్ 16 నుండి 20 వరకు పంజాబ్ రాష్ట్రం ఐఐటీ రావర్లో భౌతిక శాస్త్ర విద్యపై అంతర్జాతీయ సదస్సు-ఐసిపిఈ 2025 ను ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించిన హ్యాండ్స్-ఆన్ వర్క్షాప్ లో డా. జోగా చంద్ర శేఖర్ (ఏపీసి,ఎస్ఎస్సి విశాఖపట్నం) నేతృత్వంలో,రాజాం మండలం కంచరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పందూరు వేణుగోపాల్ మరియు ఆయన బృందం రూపొందించిన"సమాంతర కాంతి కిరణాలను ఉత్పత్తి చేసే పరికరం" ను ప్రదర్శించారు. ఈ పరికరం ద్వారాకాంతి కిరణాలు రుజుమార్గంలో ఎలా ప్రయాణిస్తాయో,ఒకదానికొకటి సమాంతరంగా ఎలా సాగుతాయో,కాంతి క్రమ పరావర్తనం అక్రమ పరావర్తనం,కాంతి కేంద్రీకరణ వక్రీభవనం, వికేంద్రీకరణ వక్రీభవనం,సంపూర్ణాంతర పరావర్తనం, విక్షేపణం, వివర్తనం, వ్యతికరణం వంటికాంతి ధర్మాలను విద్యార్థులకు సులభంగా,ప్రయోగాత్మకంగా ఎలా బోధించవచ్చో స్పష్టంగా వివరించారు. ఈ వినూత్న పరికరంపనితీరును

పరిశీలించిన పద్మశ్రీ ప్రొఫెసర్ హెచ్.సి. వర్మ, ఐఏపిటి జాతీయ అధ్యక్షులు డా. పి.కె. అహ్లువాలియాబృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనేషిక బృందంతో కలిసి సరికొత్త విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలను వేదికపై ప్రత్యక్షంగా ప్రదర్శించడం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఐసిపిఈ చీఫ్ ఆర్గనైజర్, ఐఐటి రోపర్ ప్రొఫెసర్ పవిత్ర ప్రకాష్ వేణుగోపాల్ బృందాన్ని మెమెంటోతో ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొని రాష్ట్రానికి, జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన సందర్భంగాజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి. వసంతకుమార్,స్టాఫ్ సెక్రటరీ మజ్జి మదన్ మోహన్,కంచరాం గ్రామ ప్రజలుపందూరు వేణుగోపాల్ను హృదయపూర్వకంగా అభినందించారు.

సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ప్రతిభ పరీక్ష నిర్వహింపు

విశాలాంధ్ర -గరివిడి:స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం మధ్యాహ్నం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మ్యాథ్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెక్టులపై ఆబ్జెక్టివ్ టైప్ ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షకు చీపురుపల్లి, గరివిడి ,మెరకముడిదాం ,గుర్ల,మరియు నెల్లిమర్ల మండలాల నుండి వివిధ గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాల నుండి 926 మంది విద్యార్థులు హాజరయ్యారని ఈసందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరావు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి.ప్రశాంత్ కుమార్ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్,విజయనగరం నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ప్రతిభ పరీక్షలు వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అభ్యాస సామర్థ్యం,తార్కిక శక్తి,విశ్లేషణా నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయిని తెలిపారు. అలాగే ప్రతిభ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడం వలన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్వీయ నమ్మకం పెరుగుతుందిని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా డి.స్వామినాయుడు ఇఇఇ విభాగాధిపతి,చీపురుపల్లి గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజ్ నుండి విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ప్రతిభ పరీక్షలు వలన విద్యార్థుల్లో సానుకూల పోటీ తత్వం పెరిగి,తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలనే తపన పెరుగుతుందిని తెలిపారు. అలాగే విద్యార్థులకు తమ బలాలు, బలహీనతలు తెలుసుకొని సరైన కెరీర్ ఎంపికకు దోహదపడుతుందిని తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమానికి మరోక అతిథిగా గరివిడి మండల విద్యాశాఖ అధికారి పి.రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థుల్లో అద్భుతమైన శక్తి దాగి ఉందని,దాన్ని సరైన సమయంలో మేల్కొలపాలన్నారు. అలాగే విద్యార్థి దశ నుండి పాజిటివ్ దృక్పథాన్ని అలవాటుకోవాలన్నారు. మరియు కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల యొక్క నైపుణ్యతను వెలికి తీయదానికి,విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించుటకు మరియు రాబోయే రోజుల్లో పోటీ పరీక్షలను ఎదుర్కొనేటందుకు ఇటువంటి ప్రతిభ పరీక్షలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా

పదోతరగతి విద్యార్థులకు సాంకేతిక పై అవగాహన కల్పించేందుకు కాలేజీలో వివిధ విభాగాల నుండి విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించి వాటి తయారీ,పనితీరును,ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ ప్రతిభ పరీక్షల్లో మార్కుల ఆధారంగా ప్రతిభ చూపించిన మొదటి ముగ్గురు విద్యార్థులను అభినందించి,గరివిడి శ్రీమతి గోదావరి దేవి సరాఫ్ స్కూల్ కు చెందిన కె.అవంతిక కు ప్రథమ బహుమతిగా 10000/- , అలాగే అదే స్కూలుకు చెందిన సిహెచ్.నిహారిక కు ద్వితీయ బహుమతిగా 7000/-, చీపురుపల్లి గర్ల్స్ హైస్కూల్ కు చెందిన జె.హరిణికు తృతీయ బహుమతిగా 3000/- రూపాయలు ప్రైజ్ మనీ,మెడల్స్,ప్రశంసా పత్రాలు ను అతిథుల చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్ ,వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ,ఏఓ జి.అనిల్ కుమార్,వివిధ విభాగాధిపతులు,ఉపాధ్యాయులు,భోధనేతరసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా అభ్యుదయ విద్యాసంస్థలు

విశాలాంధ్ర - బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలోని తెర్లాం మండలం కె.సీతారాంపురం గ్రామంలో ఇటీవలే అగ్నిప్రమాదం జరిగి 12 పూరిళ్లు దగ్ధం అయి, వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పై బాధితులకు అండగా మేమున్నాం అంటూ బాధిత కుటుంబాలకు చేయూతగా అభ్యుదయ విద్యాసంస్థలు మరియు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ లు నిలిచాయి. వివిధ పత్రికల ద్వారా విషయం తెలుసుకున్న ఆదివారం గ్రామాన్ని అభ్యుదయ విద్యాసంస్థలు , సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వాహకులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి,జరిగిన తీరును బాధితులను అభ్యుదయ విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ డాక్టర్చింతాశారదలుఅడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు నిత్యావసర నరుకులు,దుస్తులు,దుప్పట్లు,చీరలు,పిల్లలకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ విద్యా సంస్థలు మరియు అభ్యుదయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.చింత శారద,సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయి కుమార్,రేవంత్ ,తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఫౌండేషన్

విశాలాంధ్ర -విజయనగరంకంటోన్మెంట్: జిల్లాలో తెర్లాం మండలంలోని కె.సీతారాంపురం (చిన్న గొలుగువలస) గ్రామంలో ఇటీవలే అగ్నిప్రమాదం జరిగి 12 పూరిళ్లు దగ్ధం అయిన నేపథ్యంలో వారికి అండగా అభ్యుదయ సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక నిలిచాయి. వివిధ పత్రికల ద్వారా విషయం తెలుసుకోన్ని వారు ఆదివారం గ్రామాన్ని సందర్శించి,ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి,జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి నిత్యావసర సరుకులు,దుస్తులు,దుప్పట్లు,చీరలు,పిల్లలకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ విద్యా సంస్థలు,అభ్యుదయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.చింత శారద,సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయి కుమార్,రేవంత్ ,తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ విజయవంతం: ఎఫ్ఈఎల్టి

విశాలాంధ్ర -రాజాం: ఎఫ్ఈఎల్టి (ఫోరం ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్) ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని ఆదివారం నాలుగు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్టు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఈఎల్టి అధ్యక్షులు బీ.వి.అచ్యుతకుమార్,కార్యదర్శిఆర్.వి.జె.నాయుడుమాట్లాడుతూ,విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషపై పట్టు పెంపొందించడంతో పాటు మాట్లాడే నైపుణ్యాలనుమెరుగుపరచడంలోఈటాలెంట్టెస్ట్ఎంతోఉపయోగపడుతుందనితెలిపారు. భవిష్యత్తులోమరిన్నిఇలాంటికార్యక్రమాలునిర్వహించివిద్యార్థులనుప్రోత్సహిస్తామనిఅన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఓల్డ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సాయి ప్రశాంత్ కుమార్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఈఎల్టి గౌరవాధ్యక్షులు దామోదర్ రావు, ఉపాధ్యక్షులు జయ కృష్ణ, ట్రెజరర్ పాలవల శ్రీనివాసరావు, అలాగే వారాడా సూర్యనారాయణ, జి. పాపారావు, గౌరీ ప్రసాద్, అనంతు, సాయి మురళి, సత్యారావు, బీడీ ప్రసాద్, శివున్నాయుడు, హేమలత, సీతారాం తదితరులు పాల్గొన్నారు. విజేతలు:ప్రథమ స్థానం: సాధ్విక,ద్వితీయ స్థానం: విష్ణు ప్రియ,తృతీయ స్థానం: హర్షిత,కన్సోలేషన్ బహుమతి: వంశీకృష్ణఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాష పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

మత్స్యకార సొసైటీ నాయకులకు బంగార్రాజు అభినందనలు

విశాలాంధ్ర -భోగాపురం:మండలం కొండ్రాజుపాలెం గ్రామ మత్స్యకార సొసైటీకి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వాసుపల్లి బుడ్డయ్య, ఉపాధ్యక్షుడు వాసుపల్లి తిక్కోడు పోలిపల్లి స్వగృహంలో ఏపీ మార్క్ఫెడ్ ఛైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మత్స్యకార సొసైటీ నాయకులను శాలువాలతో సన్మానించి బంగార్రాజు అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకొని సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండ్రాజుపాలెం గ్రామ సర్పంచ్ చిన్నారావు, టీడీపీ నాయకులు బడే గురుమూర్తి , బడే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -పూసపాటిరేగ :నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పూసపాటిరేగ పార్టీ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆఫీసు ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం క్యాంపస్ ఛాలెంజ్ స్కూల్లో చెవిటి, మూగ, అంధ విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ అల్లాడి సత్యనారాయణ, ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, జడ్పీటీసీ ప్రతినిధి జన, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- గజపతినగరం:గజపతినగరం వైసిపి కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో వందలాదిమంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అనేకమంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, ఎంపీపీలు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ కేక్ కటింగ్

దెంకాద: నెల్లిమర్ల నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయ కర్త బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన దెంకాడ మండలం పెదతాడివాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు మరియు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా దెంకాడ మండలం పెద్దతాడివాడ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కేక్ కటింగ్ చేసి, రోగులు మరియు వృద్ధులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేసినారు. కార్యక్రమం లో దెంకాడ మండల పార్టీ ప్రెసిడెంట్ పిన్నింటి తమ్మినాయుడు రొంగలి కనక సింహాచలం కరుమజ్జి త్రినాథ్ గాదిపల్లి రమేష్ జగన్నాథరావు వెంపటపు రమణ సార్ పల్లి గౌరీ శంకర్ కోరాడ కోటి నాయుడు బుగత రమణ బమ్మిడి రమణ రమణ అంగన్వాడీ అధ్యక్షులు పతివాడ కృష్ణ వేణి సర్పంచులు, ఎమ్ పి టి సి లు, మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భారీ రక్తదానం

రాజాం:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదినం సందర్భంగా రాజాంలో సన్ రైజ్ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరంను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ,ఇంచార్జ్ తలే రాజేష్, శ్రీకాకుళం జిల్లా వైస్ ఛైర్మన్ సిరిపురపు జగన్మోహన్ రావు,వైస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం జడ్పీటీసీ బండి నరసింహులు, ఎంపీపీ శ్రీమతి లావేటి సులోచన రాజగోపాల్, వంగర జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన్ రావు, వంగర ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ, పాలవలస శ్రీనివాసరావు, టంకాల అచ్చంనాయుడు,బురాడ జగన్మోహన్ రావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి యాలాల వెంకటేష్,నాలుగు మండలాల సర్పంచులు,ఎంపీటీసీలు,వైయస్సార్పార్టీనాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

విజయనగరంకంటోన్మెంట్ : పార్టీ నాయకులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనలతో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతి అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం వై ఎస్ ఆర్ నగర్ హాస్టల్ లో ఘనంగా నిర్వహించారు. యువజన నాయకులు కనకాల సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఏబి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, డా ఎంస్ స్వరూప్ సహాయ సహకారంతో పేదలకు, విద్యార్థులకు దుప్పట్లు,బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. అలాగే క్యాన్సర్ రోగికి రూ. 10.000 చెక్ అందించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్ వి.వి. రాజేష్, కార్పొరేట్ సుంకర బాబు, కాళ్ల సూరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైస్సార్ నగర్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు వితరణ

లక్కవరపుకోట:మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు సొంత నిధులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జంక్షన్ వద్దనున్న సాంఘిక సంక్షేమ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో కేకుకట్ చేసి విద్యార్థులకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మౌలిక వసతులు లేక గ్రహాల్లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు నాన్న అవస్థలు ఎదుర్కొంటున్నారని ఎంపీపీ అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పడం కాదు అని నేటి ప్రభుత్వం కళ్ళ తరిచే బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రాజ్యాంగంలో ఉన్న హక్కులన్నీ అమలుపరిచే విధంగా నేటి ముఖ్యమంత్రి కే సూచనలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దత్తిరాజేరు: పేదల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గజపతినగరం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంక్షేమ రథసారథి జగనన్న పుట్టినరోజు పేదల పండగ రోజని జగనన్న పాలనతోనే రామరాజ్యం సాధ్యమని అన్నారు. అందులో భాగంగా దత్తిరాజేరు మండల వైసీపీ నాయకులు నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు మహదేవ్ ఫణీంద్ర తో పాటు 15 మంది వైసీపీ నాయకులు రక్త దానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మంత్రి అప్పలనాయుడు, యువజన విభాగం అధ్యక్షులు దత్తి చిరంజీవి , పలు గ్రామాల సర్పంచ్ లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం :పేదల జీవితాల్లో నిజమైన మార్పు

రావాలంటే వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వైసీపీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను భోగాపురం మండలం సవరవల్లి పంచాయతీ ఉప్పాడపేట గ్రామంలో పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 53 కిలోల భారీ కేక్ను కట్ చేసి జగన్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదరికాన్ని 11 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడంలో జగన్మోహన్ రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పేదలకు అండగా నిలబడి, వనరులను ప్రజలకు నేరుగా పంచడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుందని తెలిపారు. మూడు లక్షల కోట్ల రూపాయలను డీబీటీ రూపంలో నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేసి, అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భోగాపురం వైస్ ఎంపీపీలు దంతులూరి రావాడబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బైరెడ్డి ఎర్రఅప్పలనారాయణ రెడ్డి, జిల్లా వైసీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ పచ్చిపాల గురునాథరావు, మండలానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

జిఎంఆర్ఐటి లో ఏఐ ప్రభావంపై ప్రీ-సమ్మిట్ విజయవంతంగా ముగింపు

విశాలాంధ్ర-రాజాం : వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పానికి అనుగుణంగా, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) ఆధ్వర్యంలో జి ఎం ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జిఎంఆర్ఐటి), రాజాం లో ఈ నెల 20వ తేదీ శనివారం "కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావం"పై ప్రీ-సమ్మిట్ ఘనంగా నిర్వహించి విజయవంతంగా ముగించారు. బోధన-అభ్యాస ప్రక్రియ మరియు పాఠ్యబోధనా విధానంపై ఏఐ ప్రభావం అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వి. వల్లీ కుమారి, వైజాగ్ ప్రొఫైల్స్ చైర్మన్ డా. ఈ. శంకరరావు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. వల్లీ కుమారి మాట్లాడుతూ, ఏఐ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదని, సహాయక సాంకేతికత మాత్రమేనని స్పష్టం చేశారు. ఏఐ ద్వారా అడాప్టివ్ లెర్నింగ్, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన విద్య, ఇంటెలిజెంట్ ట్యూటరింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు కాలానుగుణంగా మార్పులను స్వీకరించి మెంటార్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. మరో ముఖ్య వక్త డా. ఈ. శంకరరావు మాట్లాడుతూ, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు, ఉన్నత విద్య రంగాల్లో కృత్రిమ మేధస్సు విస్తృతంగా ఉపయోగంలోకి వస్తోందని తెలిపారు. వ్యాధి నిర్ధారణ, పంటల అంచనా, ఆటోమేషన్ వంటి అంశాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసిటిఈ తరపున పర్యవేక్షకునిగా హాజరైన డా. దినేష్ సింగ్ మాట్లాడుతూ, అధ్యాపకులు, విద్యార్థుల కోసం ఏఐసిటిఈ అనేక నూతన సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే 2026లో జరగనున్న ఇండియా%-%ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వివరాలను తెలిపారు. ఈ ప్రీ%-%సమ్మిట్‌లో వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 700 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు ప్రత్యక్షంగా మరియు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎడ్యుకేషన్ డా. జె. గిరీష్, ప్రిన్సిపాల్ డా. సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి. ప్రసాద్, అసోసియేట్ డీన్ డా. ఎం.వి. నాగేశ్వర రావు పాల్గొనగా, డా. కె. రవీంద్రనాథ్ వందన సమర్పణ చేశారు.

దళిత మహిళలని గ్రూపు నుండి తప్పించారు..

పొదుపు సంఘం మహిళ ఆవేదన..

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి అగ్రహారంనకు చెందిన ముత్యాలమ్మ మహిళా పొదుపు సంఘం లో 30 సంవత్సరాలుగా సభ్యురాలుగా ఉంటూ, సంఘంలో ఎటువంటి బకాయిలు లేకుండా నిత్యం పొదుపుని చెల్లిస్తూ రుణాన్ని చెల్లిస్తూ ఉన్నప్పటికీ ఎస్సీ (రెల్లి) కులానికి చెందిన మహిళను అంటూ కావాలనే గ్రూపు సభ్యులంతా ఏకమై తనను సంఘం నుండి తప్పించారంటూ సంఘానికి చెందిన దన్నాన అప్పల నరసమ్మ అనే మహిళ ఆదివారం నాడు చీపురుపల్లిలోని విలేకరుల వద్ద వాపోయింది. పొదుపు సంఘం ఆవిర్భావం నుండి సంఘ సభ్యురాలుగా కొనసాగుతున్న తనను కావాలనే కొంతమంది అగ్రకులస్తులు గ్రూప్ నుండి తప్పించి ఇటీవల సుమారు 20 లక్షల రూపాయల రుణాన్ని వాడుకున్నారని ఆమె వివరించారు. తనకు చిల్లంగి ఉందన్న నెపంతో సంఘంలో కొంతమంది మహిళలు అబద్ధపు ప్రచారాన్ని నిర్వహిస్తూ సంఘం నుండి తప్పించాలని ఆమె విలపించింది. ఈ సంఘటనపై చీపురుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, అదేవిధంగా వెలుగు అధికారులకు కూడా ఫిర్యాదు చేశానని ఆమె వివరించారు. తనను కుల వివక్షతకు గురిచేసిన సభ్యుల పైన కులపరమైన కేసులు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. అంతేకాకుండా తనను సంఘం నుంచి తప్పించిన తరువాత సంఘం పేరుతో వాడుకున్న ఋణం నుండి తనకు రుణ మొత్తాన్ని ఇప్పించాలని, తాను దాచుకున్న పొదుపు డబ్బులు కూడా ఇప్పించాలని ఆమె కోరారు. మండల స్థాయిలో అధికారులు తనకు న్యాయం జరపకపోతే జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయం కోరుతారని ఈ సందర్భంగా ఆమె వివరించారు.. ఈ సంఘటన పైన చీపురుపల్లి మండల సమైక్య ఏపీవో అప్పలనాయుడుని వివరణ కోరగా సంఘ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వివరణ ఇచ్చారు.

సామాజిక బాధ్యత, ప్రజల రక్షణలో విజయనగరం పోలీసులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జి ల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్‌ఆ దేశాల మేరకు మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐ ఈ.నర్సింహమూర్తి, ఎస్ఐలు,సిబ్బంది కలిసికట్టుగా పట్టణంలో ఎంప్లాయి మెంట్ ఆఫీస్ దగ్గర బ్యాంక్ కాలనీలో ఉన్నటువంటి పార్కును ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా సుందరంగా తీర్చిదిద్దారు. వివరాల్లోకి వెళితే-విజయ నగరం పట్టణంలో ఎంప్లాయిమెంట్ ఆఫీస్ దగ్గర బ్యాంక్ కాలనీలో ఉన్నటువంటి పార్కులో నిత్యం వృద్ధులు, మహిళలు, ప్రజలు వాకింగ్ జాగింగ్ చేస్తూ, అక్కడ సేదతీరుతూ ఉంటారు. అయితే ఈ పార్కును చాలా రోజుల నుండి ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్కడ వాకింగ్ మరియు జాగింగ్ చేస్తున్న వృద్ధులు, మహిళలు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రులు లైటింగ్ లేక అక్కడ అసాంఘిక కార్యక్రమాలు కూడా జరిగే అవకాసం వుందని ఆందోళన చెందుతున్నారన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సామాజిక బాధ్యత మరియు ప్రజల రక్షణలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐ ఈ.నర్సింహమూర్తి, ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసికట్టుగా స్వయంగా శ్రమదానం చేసి, పార్కులో ఉన్న చెత్తను తుడిచి, గుబురుగా ఉండే చెట్టు కొమ్మలను కొంచెం కట్ చేసి, రంగులు వేసి, అక్కడ ఉన్న అబ్దుల్ కలాం విగ్రహాన్ని నీటితో కడిగి శుభ్రపరిచారన్నారు. అనంతరం పార్కులో వాకింగ్ చేసిన తర్వాత ప్రజలు కూర్చునే విధంగా నాలుగు సిమెంట్ బల్లలు, పార్కులో సరిపడా లైటింగ్ కూడా ఏర్పాటు చేసి పార్కును సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమం చేపట్టడంతో చుట్టపక్కల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్ పి ఎ.ఆర్.దామోదర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ నర్సింహ మూర్తి, ఎస్సైలు, సిబ్బంది స్థానిక వాకర్స్ పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన చెల్లూరిని పరామర్శించిన నాయి బ్రాహ్మణ సంఘం

విశాలాంధ్ర-రాజాం: రాజాం పురపాలక సంఘం పరిధిలోని తెలగవీధికి చెందిన నాయి బ్రాహ్మణ సోదరుడు చెల్లూరి శ్రీనువాసురావు ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాజాం నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు ఆయనను ఆసుపత్రిలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం తరపున బాధితుడికి ఆర్థిక సహాయం అందజేశారు. ఇలాంటి కష్టకాలంలో సంఘం సభ్యులంతా ఐక్యంగా నిలబడి సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పసుపురెడ్డి వెంకటరమణ, ఉపాధ్యక్షులు కోమటిగిరి వెంకన్న, నేలతూరి అప్పారావు, కార్యదర్శి కొండేటి దుర్గారావు, ఉప కార్యదర్శి ఆచంట గణేష్, కోశాధికారి తాతపూడి సూర్యనారాయణతో పాటు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు. చెల్లూరి శ్రీను వాసురావు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు.

ఐక్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-భోగాపురం : మండల ఐక్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా పడాల చంద్రశేఖర్, అధ్యక్షుడిగా ఆళ్ల వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శిగా పి. నాగేశ్వరావు, ఖజాంచీగా పి. ప్రకాష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పి. రామ సూర్య రావు వ్యవహరించగా, పరిశీలకులుగా కె. ప్రసాదరావు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా జి. శ్రీనివాసరావు, కె. విజయ గౌరీ హాజరయ్యారు. ఈ సమావేశంలో సుమారు 70 మంది మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముంజేరు దళితులకు న్యాయం జరగాలి

జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా

విశాలాంధ్ర-చీపురుపల్లి: గత 16 రోజులుగా భోగాపురం మండలం ముంజేరు గ్రామానికి చెందిన దళితులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి న్యాయం జరపాలని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా అప్పారావు కోరారు. ఆదివారం నాడు చీపురుపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 నుండి మురికి కాలువకు చేరవలసిన నీటిని దళితుల నివాసాలపై విడిచిపెట్టి దళితులకు ఇబ్బంది కలుగజేయడం అన్యాయం అన్నారు. ఈ సమస్యపై పోరాడుతున్న దళిత సంఘాల నేతల పైన, మహిళల పైన దాడులు జరిపి తిరిగి కౌంటర్ కేసులు నమోదు చేయడం విచారకరమన్నారు. దళితులపై దాడులు జరిపిన వారిపైన అట్రాసిటీ కేసులు నమోదు చేయడంతో పాటు ముందేరు దళితులకు అధికారం న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లాలోని బహుజన సంఘ నాయకులంతా ముంజేరు దళితులకు సంఘీభావం తెలుపుతూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

బ్లాక్ స్థాయి క్రీడలు విజయవంతం

విశాలాంధ్ర-చీపురుపల్లి: భారత ప్రభుత్వం క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మై భారత్ కార్యక్రమంలో భాగంగా నవ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు యు, హరి సారధ్యంలో ఆదివారం నాడు చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి.పోటీలలో భాగంగా షాట్ పుట్, రన్నింగ్, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, ఖో-ఖో తదితర క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంల భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ సహా ఇంచార్జి మన్నెపూరి శ్రీనివాసరావు,చీపురుపల్లి డివిజన్ రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు బి. వి. గోవింద రాజులు పాల్గొని జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. క్రీడల నిర్వహణ అనంతరం జిల్లా యువజన సర్వీసుల అధికారి ప్రేమ్ భరత్ కుమార్ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన మై భారత్ కార్యక్రమం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారి క్రీడా ప్రతిభ దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు మరింత ఆకర్షితులై శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ గోవిందరాజులు, బీజేపీ జిల్లా నాయకులు సరిది దుర్గాప్రసాద్, ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మగంటి వంశీ, నాయకులు పీ.డీ. కె.వేణుగోపాల్, పీడీ పి. సి. స్వరూప్, ఆశయ సంస్థ కార్యదర్శి మీసాల లక్ష్మణ్, జనసేన సీనియర్ నాయకులు శిగ మహాదేవ నాయుడు, క్రీడాకారులు, కళాశాల విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట తప్పని నైజం మడమ తిప్పని ధైర్యం

వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా

లివిశాలాంధ్ర %--% వేపాడ: -

ప్రజల కష్టాల్లో తానున్నానని కొండంత భరోసా ఇచ్చిన నేత, సంక్షేమమే ఊపిరిగా ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా మారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత నేత శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి అంకితమైన వైయస్ జగన్ నాయకత్వం రాష్ట్రానికి మరోసారి అవసరమని పేర్కొన్నారు.ఈ

కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ సేనాపతి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గు బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు,సర్పంచులు మురిపిండి గంగరాజు, కోలా సతీష్, మిడతాన గోపి, గొంప వేమనరావు, ఎంపీటీసీలు తొండవరపు వెంకటరమణ, మాజీ కోఆపరేటివ్ గండి శ్రీరామూర్తి, మాజీ వ్యవసాయ శాఖ మండల చైర్మన్ సన్యాసినాయుడు, సేనాపతి ఈశ్వరరావు,బి. కనకరాజు,వి. భాస్కర్, డి. అప్పారావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

24

..చారు.

6

అంగన్‌వాడీల్లో 'ముస్తాబు' కార్యక్రమం

క్రమశిక్షణ, పరిశుభ్రత దిశగా అడుగులు : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం,కంటోన్మెంట్: చిన్నారుల్లో చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం, వారిని బడికి వెళ్లేందుకు ఉత్సాహవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ముస్తాబు' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. అపరిశుభ్రత వల్ల వచ్చే వ్యాధులను అరికట్టడంతో పాటు, చిన్నారుల వ్యక్తిత్వ వికాసానికి ఈ కార్యక్రమం పునాది వేస్తోంది అన్ని తెలిపారు.

'ముస్తాబు' అంటే: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి బిడ్డను ఆరోగ్యంగా, అందంగా సిద్ధం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. కేవలం పౌష్టికాహారం అందించడమే కాకుండా, వారి జీవనశైలిలో మార్పు తీసుకురావడానికి అధికారులు ఈ కింది అంశాలపై దృష్టి సారిస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత: గోళ్లు కత్తిరించుకోవడం, స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరించడం.

చక్కని అలంకరణ: తల దువ్వుకోవడం, ముఖానికి పౌడర్ రాసుకోవడం వంటి చిన్న చిన్న పనుల ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంచడం.

క్రమశిక్షణ: ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికి రావడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంపై అవగాహన.

అమలు తీరు: అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర:జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు ఉదయాన్నే పిల్లలను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కిట్స్' (దువ్వెన, అద్దం, పౌడర్, నెయిల్ కట్టర్ వంటివి) ఉపయోగిస్తూ పిల్లలను ముస్తాబు చేస్తున్నారు. "పిల్లలు చూడటానికి అందంగా ఉంటే వారిలో బడికి రావాలనే ఆసక్తి పెరుగుతుంది. తల్లిదండ్రుల్లో కూడా తమ పిల్లల పట్ల బాధ్యత పెరుగుతోందని" అంగన్‌వాడీ సిబ్బంది అంటున్నారు. కీలక అంశాలు, ప్రయోజనాలు:పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి చొరవతో అక్కడ ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది.కార్యక్రమం లక్ష్యాన్ని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్కడి కలెక్టర్ ను అభినందించి, రాష్ట్రమంతటా దీనిని అమలుచేయాలని ఆదేశించారు.

ముఖ్య లక్ష్యం: చిన్నారి దశలోనే పరిశుభ్రతపై అవగాహన,ఆరోగ్య ప్రభావం చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నివారణ,సామాజిక మార్పు, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా, జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ మార్పు కనిపించేలా మహిళా శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్) చర్యలు చేపట్టింది. దీంతో ఇప్పుడు అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు: జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు 'ముస్తాబు' ద్వారా క్రమశిక్షణను, ఆరోగ్యకర అలవాట్లను నేర్పించడం ఒక సానుకూల పరిణామం. ఈ కార్యక్రమం కేవలం అలంకరణకే పరిమితం కాకుండా, ఒక ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని తెలిపారు.

పది విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్యాంశాలపై పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ఆంగ్లభాష ఉపాధ్యాయుల సంఘం (డెల్టా) ఆధ్వర్యంలో స్థానిక ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయి ఆంగ్లభాష ప్రతిభ పోటీ పరీక్ష ఆదివారం అధ్యక్షుడు ఏం .విజయ మోహన్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే.మోహన రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంగ్లీష్ టీచర్లు సంఘటితంగా డెల్టా పేరుతో నిర్వహిస్తున్న ఈ పోటీలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని కలుగజేస్తాయని అన్నారు. గత 15 ఏళ్లుగా డెల్టా పరీక్షను ఎన్నో శ్రమలకోర్చి నిర్వహిస్తున్న డెల్టా ఉపాధ్యాయులు అభినందనీయులని అన్నారు. వివిధ జిల్లాల నుంచి 256 మంది స్కూల్ టాపర్స్ కు 50 మార్కులకు ఆంగ్ల భాషలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో తొలి పది స్థానాల విద్యార్థులకు మొత్తం 20 వేల రూపాయలు రూపాయలను నగదు బహుమతిగా అంద చేశారు..ప్రథమ స్థానం ఐదు వేల రూపాయలు, పి .పావని (పొట్టి శ్రీరాములు మున్సిపల్ హై స్కూల్, బొబ్బిలి), ద్వితీయ స్థానం మూడు వేల రూపాయలు లతో వి. రోషిణి (చిన్నమేరంగి), రెండు వేల రూపాయలు లతో తృతీయ స్థానం సి. హెచ్. శైలజ (కే ఎ ఎస్ ఏం హెచ్. స్కూల్, సాలూరు) దక్కించుకోగా మిగతా ఏడు స్థానాలకు వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు..256 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, స్టడీ మెటీరియల్, జ్ఞాపికలు అందజేశారు. 42 మంది ఇంగ్లీష్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌతు రామ్మూర్తి నాయుడు బొబ్బిలి మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రమేష్ కుమార్ తో పాటు వాసు విద్యాసంస్థల అధినేత రౌతు వాసుదేవరావు, డాక్టర్ సిహెచ్ రవి, బి. పరమేష్, ఎం శ్రీనివాసరావు, గొట్లాంగాయత్రి విద్యాసంస్థల ప్రతినిధులు మురళి, పల్లా సత్యనారాయణ, ఎం విజయ్ కుమార్, బి. రామక ృష?, ఎస్ రోజా రమణి, ఎం.శ్రీదేవి, కుమారి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: పోలియో రహిత సమాజ సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. పూసపాటిరేగ మండలంలోని పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గ్రామగ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పీహెచ్‌సీ పరిధిలో ఐదేళ్ల లోపు పిల్లల వివరాలు, మూడు రోజుల కార్యాచరణ ప్రణాళికను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఆర్. అచ్యుత కుమారి పల్స్ పోలియో కార్యాచరణ ప్రణాళికను వివరించారు.

వైద్యాధికారులు డాక్టర్ ప్రమీల దేవి, డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఐదేళ్ల లోపు పిల్లలు మొత్తం 3,500 మంది ఉన్నారని తెలిపారు. అర్హులైన పిల్లల తల్లిదండ్రులకు ముందస్తుగా సమాచారం అందించినట్లు చెప్పారు. ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లతో 20 వైద్య బృందాలను 80 మంది సభ్యులతో ఏర్పాటు చేసి శిక్షణ అందించినట్లు వివరించారు. ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.13 తీర ప్రాంత మత్స్యకార గ్రామాలు, కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీలు, వలస కార్మికులు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. రాధిక, డిపిహెచ్ఎన్ఓ హెచ్‌వి. శాంతి, సిహెచ్ఓ వేదమని, హెల్త్ సూపర్వైజర్లు ఉమాపతి, నానమ్మ, స్టాఫ్ నర్స్ ప్రమీల, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్రావు, ఫార్మసిస్ట్ లీల, ఏఎన్ఎం గౌతమి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. జనసేన నాయకులు జమ రాజు, శ్రీరామ్ మూర్తి, గణేష్, శ్రీనివాసరావు, రమేష్, బొడ్డు ఎల్లాజీ, కిరణ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించండి...

పోలియో రహిత సమాజాన్ని నిర్మించండి.

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గవిడి నాగరాజు పిలుపునిచ్చారు. ఈరోజు దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం నాలుగో ఎంపీటీసీ పరిధిలో బెల్లాల వీధి మరియు విజయ కాలనీ అంగన్వాడి సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గవిడి నాగరాజు మరియు కర్లాం పీహెచ్సీ డాక్టర్ మరియు అంగన్వాడి సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలను వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఫల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కార్పోరేషన్ డైరక్టర్లు

విశాలాంధ్ర -జామి: దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫల్స్‌ఫోలియో కార్యక్రమంలో మండలానికి చెందిన రాష్ట్ర కొప్పలవెలమకార్పోరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, రాష్ట్ర రోడ్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ బండారు సాయిలక్ష్మిలు పాల్గొన్నారు. పోలియో చుక్కలు వేసి వాటి విశిష్టతను వివరించారు. ప్రతీ ఒక్కరు తమ పిల్లలకు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. రామయ్యపాలెంలో మాకిరెడ్డి శ్రీలక్ష్మి, తాండ్రంగి గ్రామంలో బండారు సాయిలక్ష్మిలు చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు.

సింహాద్రి అప్పన్న సన్నిధిలో జననేత జన్మదినోత్సవం వేడుకలు

-కుటుంబ సమేతంగా పాల్గొన్న చిన్న శ్రీను

- 381 గ్రాముల బంగారంతో కూడిన పగడాల హారం స్వామి వారికి సమర్పణ

విశాలాంధ్ర-విజయనగరం: వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సింహాచలంలోని అప్పన్న సన్నిధిలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సీపి జిల్లా అధ్యక్షులు,భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) , సతీమణి మజ్జి పుష్పాంజలి , అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గం వై.యస్.ఆర్.సీపీ.యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు , కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ఆదివారం సింహాచలం లోని సింహాద్రి అప్పన్నను దర్శించి, పట్టువస్త్రాలు సమర్పించి , ప్రత్యేక పూజలు చేశారు. .అనంతరం స్వామి వారికి ఈ సందర్భంగా 381 గ్రాముల బంగారంతో కూడిన పగడాల హారం ను కుటుంబ సమేతంగా సమర్పించారు. అంతకు ముందు వేదపండితులు పూర?కుంభంతో స్వాగతం పలికి అనంతరం వేదపండితుల ఆశీర్వాదం పొందారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదన్నారు . ప్రస్తుత ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. అందువల్ల మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని త్వరలోనే ప్రజలుకు మంచి రోజులు వస్తాయన్నారు .ఈ కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గ పరిధిలో పార్టీ ఎస్ ఈ సి మెంబర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల మరియు డివిజన్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు ,కార్పొరేటర్లు. జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు స్థానిక ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు , వైసిపి కార్య కర్తలు , చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు , వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు .

కుంటినవలస సర్పంచ్ రమేష్ నాయుడు మాతృవియోగం

విశాలాంధ్ర-మెంటాడ : మెంటాడ మండలం కుంటినవలస గ్రామ సర్పంచ్ పెదిరెడ్ల రమేష్ నాయుడు మాత ృవియోగానికి గురయ్యారు. ఆయన తల్లి పెదిరెడ్ల నారాయణమ్మ (87) ఆదివారం తెల్లవారుజామున స్వగ్రామంలో కన్నుమూశారని కుటుంబ సభ్యులు తెలిపారు. నారాయణమ్మ గ్రామంలో అందరికీ ఆప్యాయంగా, ఆదర్శ గృహిణిగా పేరుగాంచినవారు. ఆమె మరణవార్త తెలుసుకున్న గ్రామ ప్రజలు, ప్రజాప్రతి నిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నిహితులు రమేష్ నాయుడు ని పరామర్శించి సంతాపం తెలిపారు.

చీపురుపల్లిలో క్రీడాపోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-చీపురుపల్లి : భారత ప్రభుత్వం క్రీడా యువ జన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చీపురు పల్లిలో నిర్వహించిన క్రీడా పోటీలను భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ సహా ఇంచార్జి శ్రీ మన్నెపూరి శ్రీనివాసరావు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన మై భారత్ కార్యక్రమం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారి క్రీడా ప్రతిభ దేశాభివ ృద్ధికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు మరింత ఆకర్షితులై శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కోఆర్డినేటర్ ప్రేమ్ భారత్, నవ భారత్ ఫౌండేషన్ చైర్మన్ హరి ఉజ్జురి, రెడ్ క్రాస్ చైర్మన్ గోవిందరాజులు, బీజేపీ జిల్లా నాయకులు సరిది దుర్గాప్రసాద్, ఎన్‌హెచ్ఆర్‌సి ప్రధాన కార్యదర్శి న్యాయవాది తుమ్మగంటి వంశీ, నాయకులు పీడీ కె వేణుగోపాల్, పీడీ పి సి స్వరూప్, ఆశయ కార్యదర్శి మీసాల లక్ష్మణ్, జనసేన సీనియర్ నాయకులు శిగ మహాదేవ నాయుడు, క్రీడాకారులు, కళాశాల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బ్రాహ్మణ వర్గానికి అన్ని విధాలా అండగా ఉంటా

ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళ



విశాలాంధ్ర-జామి: నియోజకవర్గంలోని బ్రాహ్మణ వర్గానికి తాను అన్ని విదాలా అండగా ఉంటానని, ఏఅర్ధరాత్రి వచ్చినా మీకు అందుబాటులో ఉంటానని ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి బ్రాహ్మణ కులస్థులకు భరోసా ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన జామిలో మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని శివారులోని ఓతోటలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఎమ్మెల్యేకు వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాశివుని పూజాకార్యక్రమంలో ఆమె చేత పూజలు చేయించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను నా సమస్యలుగా భావిస్తున్నానని, ఎవరికి ఏఅవసరం కావాలన్నా నన్ను నేరుగా అడగవచ్చని సూచించారు. సంఘం పెద్దలు పలువురు తమకు సామాజిక భవనం మంజూరు చేయించాలని కోరగా, వెంటనే తగిన ప్రయత్నాలను చేపడతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు వర్రిరమణ, మండల నేతలు వెంకటసత్యం, కొత్తలి శ్రీను, గొల్లు ఎర్నిబాబు, లోకవరపు అప్పారావుతోపాటు పలువురు పాల్గొన్నారు.